క్లుప్తంగా

నాగబాబు మృతికి ఎమ్మెల్సీ సంతాపం

మండవల్లి: మండలంలోని చింతపాడు గ్రామంలో ఘంటసాల నాగబాబు మృతికి బుధవారం ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ (జేవీఆర్) సంతాపం వ్యక్తం చేశారు. ఇటీవల నాగబాబు విద్యుత్ షాక్‌తో మృతి చెందాడు. ఈ నేపథ్యంలో చింతపాడులో ఏర్పాటు చేసిన సంతాప కార్యక్రమంలో ఎమ్మెల్సీ జయమంగళ పాల్గొని నాగబాబు చిత్రపటం వద్ద నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. నాయకులు జయమంగళ వీర్రాజు, బలే నాగరాజు, ముంగర ఏడుకొండలు, ఘంటసాల విష్ణు, సైదు ఆనందబాబు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు

మండవల్లి: మండవల్లి, ముదినేపల్లి మండల స్థాయి ఆర్థిక అక్షరాస్యతపై నిర్వహించిన క్విజ్ పోటీల్లో విజేతలకు ఇండియన్ బ్యాంక్ మేనేజర్ బొంతు దుర్గారావు బుధవారం బహుమతులు ప్రదానం చేశారు. స్థానిక ఇండియన్ బ్యాంక్‌ఆధ్వర్యంలో మండవల్లి ఎంఈఓ కార్యాలయంలో బుధవారం క్విజ్ పోటీలు నిర్వహించారు. లింగాల హైస్కూల్ విద్యార్థులు టి.వెంకటవినయ్, బి.విష్ణుశివ ప్రథమ, మండవల్లి హైస్కూల్‌విద్యార్థులు వివేక్, ఎం.సాయి శ్రీ ద్వితీయ, ముదినేపల్లి హైస్కూల్ విద్యార్థులు బి.సుష్మ, ఏఎస్ఎస్‌వీ మణికంఠ గ్రూపులు విజేతలుగా నిలిచాయి. ఇన్విజిలేటర్‌గా వై.శారద వ్యవహరించారు. మేనేజర్ దుర్గారావు, ఐక్య వేదిక జిల్లా కన్వీనర్ ఎల్ఎస్ భాస్కరరావు, కోఆర్డినేటర్ బి.కనకదుర్గమ్మ, ఎంవీ రత్నం,ఎం.వెంకటేశ్వరరావు, వేణుబాబు, భానుమతి,కుమారస్వామిరెడ్డి పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి కృషి చేయండి

ముదినేపల్లి రూరల్ : విద్యాభివృద్ధికి విశేష కృషి చేయాలని ఎంఈఓ కె.నరేష్‌కుమార్‌కు ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ సూచించారు. ఇటీవల బాధ్యతలు చేపట్టిన నరేష్‌కుమార్ మర్యాదపూర్వకంగా ఎంపీపీని ఆయన కార్యాలయంలో బుధవారం కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు నూరుశాతం ఉండేలా చర్యలు తీసుకోవాలని, విద్యాపరంగా మండలాన్ని జిల్లాలో ప్రథమస్థానంలో నిలిపేందుకు కృషి చేయాలని ఎంపీపీ సూచించారు.

మట్టి నమూనాల సేకరణ

పామర్రు: మట్టి నాణ్యతను తెలుసుకునేందుకు మట్టి నమూనా పరీక్షలు ఉపయోగపడతాయని మండల వ్యవసాయ అధికారి శివనాగరాణి అన్నారు. మండలంలోని కొమరవోలు గ్రామంలో బుధవారం మట్టి నమూనాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో 17 ఆర్‌బీకేల పరిధిలో ఈ నెలలో 565 మట్టి నమూనాలను సేకరించామని, వచ్చిన నమూనాలను పరీక్షల కోసం ఆర్ఎస్‌టీఎల్, బాపట్లకు పంపించామన్నారు. ఈ పరీక్షల ద్వారా భూమిలోని పోషకాలు (నత్రజని, భాస్వరం, పొటాష్), సూక్ష్మ పోషకాల లభ్యత తెలుస్తుందని అన్నారు. రైతులు అందరూ మట్టి నమూనాలు సేకరణలో పాల్గొని, మట్టి పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. పరీక్షల ఫలితాల ఆధారంగా ఎరువులు వాడుకోవాలని రైతులకు తెలియజేశారు.

రామ్ ప్రసాద్ మృతి తీరని లోటు

గుడివాడ టౌన్: ఇటీవల మృతి చెందిన బీసీ సంఘ నాయకుడు, కేడీసీసీ మాజీ చైర్మన్ ఉప్పాల రామ్ ప్రసాద్ సంతాప సభ బుధవారం గుడివాడలో నిర్వహించారు. గుడివాడ నియోజకవర్గ బీసీ సంఘం ఆధ్వర్యంలో స్థానిక మెయిన్ రోడ్‌లో మహాత్మ జ్యోతీరావ్ పూలే, సావిత్రీభాయ్ పూలే విగ్రహాల వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మృతి బీసీ సంఘాలకు తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావులకొల్లు నాగమల్లేశ్వరరావు, నియోజకవర్గ అధ్యక్షుడు దారం నరసింహారావు, బీసీ సంఘం నాయకులు జి.ప్రభాకరరావు, వి.గోవర్ధనరావు, జోగా సూర్యప్రకాశరావు, పి. వినయ్‌కుమార్, షేక్ సయ్యద్, నయనవరపు శేషుబాబు, సింగిరెడ్డి గగారిన్ తదితరులు పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ

పామర్రు: దాతల సహకారంతో ఉండ్రపూడి–పోలవరం అడ్డరోడ్డు వద్ద ఉన్న వీరాంజనేయస్వామి దేవస్థానంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. స్థానికులు కొల్లారెడ్డి భవాని, కుమార్తు రవితేజ, కుమార్తె షర్మిళలు, ఆలయ సహాయ అర్చకులు భేతనబొట్ల ఫణికిషోర్‌శర్మ మానస దంపతుల సౌజన్యంతో ఆలయ ప్రాంగణంలో భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు మట్టా పూర్ణచంద్రరరావు, సభ్యులు, ఈవో పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో పూర్తి స్థాయి పథకాలు

కైకలూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలతో ఈ నెల 23 నుంచి నిర్వహించనున్న జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా గ్రామాల్లో అర్హత గల మిగిలిన వారికి పూర్తి స్థాయి పథకాల అమలు జరుగుతుందని ఎంపీపీ అడవి కృష్ణ చెప్పారు. కైకలూరులో మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, వలంటీర్లు, గృహసారథులకు ఎంపీడీఓ వి.రాంబాబు అధ్యక్షతన సమీక్ష సమావేశం బుధవారం నిర్వహించారు. మండల ప్రత్యేకాధికారి ఎ.రాము, సర్పంచి దానం మేరీ నవరత్నకుమారి, వైస్ ఎంపీపీ మహమ్మద్ జహీర్, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు భట్రాజు శివాజీ, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడుచెరుకువాడ బలరామరాజు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, గృహసారథులు, వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు.

యోగాతో మానసిక ఉల్లాసం

- ఘనంగా యోగా దినోత్సవం
- యోగా అవగాహన సదస్సులు
- గుడివాడ, పామర్రు, కైకలూరు నియోజకవర్గాల్లో కార్యక్రమాలు



గుడివాడ కోర్టు ప్రాంగణంలో యోగా చేస్తున్న న్యాయమూర్తులు

గుడివాడ టౌన్: అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని బుధవారం పట్టణంలో జరిపారు. పలు స్వచ్ఛంద సంస్థలు, విద్యాలయాల ఆధ్వర్యంలో యోగా దినోత్సవం నిర్వహించారు. స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో వెయ్యి మందికి పైబడి చిన్నారులు, మహిళలు, పురుషులు యోగాలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఉపాధ్యక్షుడు పాలేటి శివసుబ్రహ్మణ్యేశ్వరరావు (చంటి), హోమియో కళాశాల ప్రిన్సిపల్ రమాదేవి, సూపరింటెండెంట్ శ్రీనివాస్, స్టేడియం కమిటి సంయుక్త కార్యదర్శి పర్వతనేని ఆనంద్, హోమియో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

కోర్టు ప్రాంగణంలో..

కోర్టు ప్రాంగణంలో న్యాయమూర్తులు న్యాయవాదులు యోగా డే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 11వ అదనపు జిల్లా జడ్జి జి.సుబ్రహ్మణ్యం, సీనియర్ సివిల్ జడ్జి పూర్ణిమ, మేజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి కె.నాగలక్ష్మి, న్యాయవాదులు పాల్గొన్నారు.

పలు కాలేజీల్లో..

స్థానిక ఏఎన్నార్ కళాశాలలో యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ పీజీఎస్ కుమార్ ఆధ్వర్యంలో యోగా డే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ కేఎస్ అప్పారావు, వ్యాయామ ఉపాధ్యాయులు వీర్ల గోపి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. స్థానిక వీకేఆర్, వీఎన్‌బీ అండ్ ఏజీకే ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ కో–ఆర్డినేటర్, కళాశాల ప్రిన్సిపాల్ ఎస్‌హెచ్‌వీ ప్రసాద్ ఆధ్వర్యంలో యోగా డే నిర్వహించారు. ప్రిన్సిపాల్ యోగా ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ వేములపల్లి కోదండరామయ్య, డైరెక్టర్ కల్యాణ్‌కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో..

రెడ్‌క్రాస్ సొసైటీ గుడివాడ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎస్‌పీఎస్ హైస్కూల్‌లో విద్యార్థులతో యోగా డే నిర్వహించారు. రెడ్‌క్రాస్ వైస్ చైర్మన్ మడకా ప్రసాదు, ఏకేటీపీ మున్సిపల్ హైస్కూల్ వ్యాయామ ఉపాధ్యాయిని అనూరాధ విద్యార్థులకు యోగాలో శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్‌క్రాస్ సెక్రటరీ భవిరి శంకరనాథ్, బొగ్గారపు తిరుపతయ్య, తదితరులు పాల్గొన్నారు.

నందివాడ మండలం రుద్రపాక హైస్కూల్‌లో యోగా డేను పురస్కరించుకుని బీజేపీ నందివాడ శాఖ ఆధ్వర్యంలో యోగా డే నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నందివాడ అధ్యక్షుడు వి.రామ్‌ప్రసాద్, వైస్ ప్రసిడెంట్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

యోగాతో మానసిక ప్రశాంతత

కైకలూరు: యోగాతో మానసిక ప్రశాంతత లభిస్తుందని కైకలూరు సీనియర్ సివిల్ జడ్జి షణ్ముఖరావు, జూనియర్ సివిల్ జడ్జి శ్రీనివాసులు తెలిపారు. బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా స్థానిక కోర్టు ఆవరణలో యోగా కార్యక్రమాలు నిర్వహించారు. జడ్జిలు మాట్లాడుతూ నిత్య జీవితంలో ఒత్తిడిని తట్టుకుని ఉత్సాహంగా పనిచేయడానికి ప్రతి రోజూ యోగా చేయడం ఉత్తమ మార్గమని అన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు మాడెం వీర వెంకట సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్ ఎంఎస్ఎస్ రాజు, సెక్రటరీ బి.లక్ష్మణరావు, జాయింట్ సెక్రెటరీ చావలి శంకర్ శాస్త్రి, మహిళా ప్రతినిధి ఎండీ రజిమున్నిసా, లైబ్రరీ సెక్రెటరీ కె.రమాదేవి సీనియర్ న్యాయవాదులు గురజాడ ఉదయశంకర్, ఏపీపీ వడ్లాని శ్రీరామచంద్రమూర్తి, ఏజీపీ ఎం.పాములు, కె.శరత్‌బాబు, పవన్‌కాంత్ పాల్గొన్నారు.

యోగాలో ఉపాధి కూలీలు..

దొడ్డిపట్ల గ్రామ అమృత్ సరోవర్ చెరువు దగ్గర ఉపాధి హామీ కూలీలు యోగాసనాలు వేశారు. సర్పంచి చెరుకువాడ బలరామరాజు, ఎంఎస్ఆఈజీఎస్ ఏపీఎం శరణ్ కూలీలతో కలిసి యోగా చేశారు.

పాఠశాలల్లో యోగా తరగతులు

ముదినేపల్లి రూరల్ : మండలంలో పలు ప్రభుత్వ పాఠశాలల్లో బుధవారం యోగా తరగతులు నిర్వహించారు. ఉపాధ్యాయుల పర్యవేక్షణలో విద్యార్థులు పలురకాల ఆసనాలు వేశారు. యోగా ప్రాముఖ్యతను ఉపాధ్యాయులు వివరించారు. పెద పాలపర్రు, పెయ్యేరు, నరసన్నపాలెం, దేవరం, చినకామనపూడి, ప్రాథమిక, తదితర పాఠశాలల్లో యోగా తరగతులు నిర్వహించారు.

గ్రామాల్లో యోగా దినోత్సవం

మండవల్లి: మండల్లి, పెరికెగూడెం గ్రామాల్లో ఆయా సర్పంచ్‌లు మెండా ఝాన్సి, పెరుమాళ్ల పద్మ ఆధ్వర్యంలో బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు. యోగా అన్ని వయసుల వారూ చేయవచ్చన్నారు. యోగాసనాల వల్ల మానసిక, శారీరక దారుఢ్యాలు కలుగుతాయని చెప్పారు. మెండా సురేష్, కార్యదర్శి శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, వల్లూరి సీతామహాలక్ష్మి, ఏఎన్ఎం, ఆశావర్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఎలకుర్రు(పామర్రు): మండలంలోని ఎలకుర్రు గ్రామంలోని కాశీనాదుని దుర్గాంబ బుచ్చయ్యట్రస్టు ఆధ్వర్యంలో ప్రపంచ యోగ దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిడుమోలు యూనియన్ బ్యాంక్ మేనేజర్ కిరణ్ మాట్లాడుతూ ప్రాణాయామం చాలా ఉపయోగ పడుతుందని అన్నారు. కార్యక్రమంలో కేడీబీ ట్రస్టు నిర్వహకులు కాశీనాధుని నాగేశ్వరరావు , డే కేర్ సెంటర్ చిన్నారులు, కళాశాల విద్యార్థులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

పామర్రు: ప్రపంచ యోగా దినోత్సవాన్ని బుధవారం స్థానిక జెడ్పీహైస్కూల్‌లో బుధవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఫిజికల్ డైరెక్టర్లు జీ మురళీ, ఎం.రవికిషోర్ ఆధ్వర్యంలో యోగాసనాల కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు క్రమశిక్షణతో యోగాలో పాల్గొన్నారు. పలు రకాల ఆసనాలను విద్యార్థులతో వేయించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి హెచ్‌ఎం వీ రాజేశ్వరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మొవ్వ: యోగా ద్వారా జ్ఞాపక శక్తి, ఏకాగ్రత, గ్రహణ శక్తి పెరుగుతుందని మొవ్వ డిగ్రీ కళాశాల ప్రిన్స్‌పాల్ డాక్టర్ ఎస్.మాధవి అన్నారు. స్థానిక వేమూరి సుందర రామయ్య ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. అనంతరం అవగాహనా ర్యాలీని నిర్వహించారు. విద్యార్థులతో యోగాసనాలు వేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పమిడిముక్కల: ఆరోగ్యకరమైన జీవన విధానానికి యోగా అత్యంత కీలకమైనదని లంకపల్లి ఆయుర్వేద వైద్యశాల వైద్యురాలు వటుకూరి భారతి అన్నారు. లంకపల్లి ప్రాథమిక పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. యోగా శిక్షకురాలు నాగలక్ష్మి యోగాపై అవగాహన కల్పించి, యోగాసనాలు వేయించారు. కార్యక్రమంలో సర్పంచి వేమూరి రత్నకుమారి, హెచ్‌ఎం వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గుడ్లవల్లేరు: యోగా గురువు చినరాయుడిని యోగ దినోత్సవ సందర్భంగా బుధవారం లయన్స్ క్లబ్ ఆఫ్ గుడ్లవల్లేరు ఆధ్వర్యంలో స్థానిక ఎస్ఈఆర్ఎమ్ హైస్కూల్ ఆవరణలో సన్మానించారు. కార్యక్రమంలో లయన్స్ ప్రతినిధులు వై.పి.సి.ప్రసాద్, ఎ.ఫణిగోపాల్, వి.సుబ్బారావు, ఎ.లక్ష్మణరావు, పి.వెంకట్రావు, పి.రవికుమార్, రామకృష్ణ, ఎస్.ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.



పామర్రు జెడ్పీహైస్కూల్‌లో యోగా చేస్తున్న విద్యార్థులు



పెదపాలపర్రులో యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు



పెరికెగూడెంలో యోగా కార్యక్రమంలో సర్పంచి పద్మ, తదితరులు



మాట్లాడుతున్న యూనియన్ బ్యాంక్ మేనేజర్ కిరణ్



గుడ్లవల్లేరులో యోగా గురువు చినరాయుడిని సన్మానిస్తున్న దృశ్యం



లంకపల్లిలో యోగాపై అవగాహన కల్పిస్తున్న నాగలక్ష్మి



కైకలూరులో కోర్టు ప్రాంగణంలో యోగా చేస్తున్న సీనియర్, జూనియర్ సివిల్ జడ్జిలు



మొవ్వలో యోగాపై అవగాహన ర్యాలీలో విద్యార్థులు

వైఎస్సార్ పశు బీమాతో రైతులకు మేలు

గుడ్లవల్లేరు: వైఎస్సార్ పశు బీమాతో రైతులకు అనేక ప్రయోజనాలు ఉన్నాయని జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎం.ఎస్.ఎ.దివాకర్ అన్నారు. గుడ్లవల్లేరు వెటర్నరీ ఏడీ కార్యాలయంలో బుధవారం వైఎస్సార్ పశుబీమా పోస్టర్లను ఆవిష్కరించారు. మేలు జాతి పశువులు, నాటు పశువులు, గొర్రెలు, మేకలు, పందులకు సైతం నిర్ణీత మొత్తాన్ని చెల్లించి బీమా సదుపాయాన్ని పొందవచ్చని తెలిపారు. వరదలు, తుఫాన్లు, పిడుగు పాటు, పాము కాటు, అడవి జంతువుల దాడి, అగ్ని ప్రమాదం, రోడ్డు, రైలు ప్రమాదాలు, జబ్బు చేసి చనిపోయిన సందర్భాల్లో సైతం పశువులకు బీమా వర్తిస్తుందని చెప్పారు. బీమా చేయించుకున్న పశువు వయసును బట్టి రూ.15 వేల నుంచి రూ.30 వేల వరకు, గొర్రెలు, మేకలు, పందులకు ఒక్కొక్క దానికి రూ.6 వేల వరకు పరిహారాన్ని బీమాగా పొందవచ్చన్నారు. ప్రీమియం చెల్లించిన 24 గంటల తర్వాత నుంచే ఈ పథకం వర్తిస్తుంది. వెటర్నరీ ఉప సంచాలకులు డాక్టర్ ఎం.జగన్నాథరావు, సహాయ సంచాలకులు, పారా సిబ్బంది, పశు వైద్య సహాయకులు, గోపాలమిత్రలు, ఎస్ ట్రస్ట్ కంపెనీ డెవలప్‌మెంట్ ఆఫీసర్ అనిల్‌కుమార్, కృష్ణారావు పాల్గొన్నారు.

సీసీఆర్‌సీ కార్డులపై అవగాహన

అడ్డాడ(పామర్రు): పంటసాగు హక్కు పత్రాల(సీసీఆర్‌సీ) మంజూరుపై అవగాహన సదస్సులను కౌలు రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏవో విశివనాగరాణి అన్నారు. మండల పరిధిలోని అడ్డాడ, కొండిపర్రు, కొమరవోలు గ్రామాల్లో అవగాహన సదస్సును బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూమిలేని సాగు దారులు పంట సాగు హక్కు పత్రాలు తీసుకోవాలననారు. ఈ కార్డుల ద్వారా ఉచిత పంట బీమా, పంట నష్ట పరిహారం పొందవచ్చన్నారు. పండించిన ధాన్యం అమ్ముకోవచ్చన్నారు. ఎస్సీ, బీసీ మైనార్టీలు రైతు భరోసా పెట్టుబడి సాయం తీసుకోవచ్చని వివరించారు. భూ యజమాని సాగుదారునికి పంట సాగుపత్రం ఇప్పించటం వలన ఎటువంటి నష్టం జరగదన్నారు. ఏ విధమైన కోర్టు కేసులు ఉండవని, సాగు దారుడు భూమిలో మీకు వ్యతిరేక కార్యక్రమాలు చేస్తే పంట సాగు హక్కుపత్రం రద్దు చేసే అధికారం భూయజమానికి ఉందని స్పష్టం చేశారు. పంట సాగు హక్కు పత్రం కాల పరిమితి 11 నెలలు మాత్రమే అని తెలిపారు. ప్రతి కౌలు రైతు వీఆర్వోను సంప్రదించి సీసీఆర్‌సీ కార్డులను తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో వీఆర్వో, గ్రామ వీపీఏలు, రైతులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలను వినియోగించుకోవాలి



కొమరవోలులో అవగాహన ర్యాలీలో సూపర్‌వైజర్ విజయకుమారి తదితరులు



ఐనంపూడి అంగన్‌వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే

కొమరవోలు(పామర్రు): అంగన్‌వాడీ కేంద్రాల్లో లభించే ప్రయోజనాలను ఇంటింటికీ తెలియజేయాలని ఐసీడీఎస్ పామర్రు ప్రాజెక్టు పెదమద్దాలి సెక్టార్ సూపర్‌వైజర్ ఎస్.విజయకుమారి అన్నారు. మండలంలోని కొమరవోలు గ్రామంలో అంగన్‌వాడీ పిలుస్తుంది, గ్యాడ్యుయేషన్ డే కార్యక్రమాలను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అవగాహన ర్యాలీ చేశారు. మూడు ఏళ్లు నిండిన ప్రతి చిన్నారినీ అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని విజయకుమారి కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ఎం.రూతు, జీ ప్రమీలరాణి, డి.ప్రసన్న, పావని, ఆయాలు, చిన్నారులు, తల్లులు పాల్గొన్నారు. పామర్రు గ్రామంలోని అరండాల్‌పేటలోని అంగన్‌వాడీ కేంద్రంలో అంగన్‌వాడీ పిలుస్తోంది, గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాలు నిర్వహించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు చిన్నారులు పాల్గొన్నారు.

పమిడిముక్కల: ఐనంపూడిలోని అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. అంగన్‌వాడీ పిలుస్తోంది అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఉష మాట్లాడుతూ 3 నుంచి 5 సంవత్సరాల వయస్సు కలిగిన చిన్నారులంతా అంగన్‌వాడీ కేంద్రాలకు రావాలని తెలిపారు. సర్పంచి ఏనుగ బేబి, అంగన్‌వాడీ కార్యకర్తలు, తల్లులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

యలమర్రు(పెదపారుపూడి): మండలంలోని యలమర్రు గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో బుధవారం గ్రాడ్యుయేషన్ డే బుధవారం నిర్వహించారు. గ్రామ సర్పంచి కొల్లూరి అనూష మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలను చేర్పించాలన్నారు. ఐసీడీఎస్ సూపర్ వైజర్ శివనాగమణి మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ఆటపాటల ద్వారా చదువు నేర్పుతామన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

వానపాముల పీఏసీఎస్‌కు ప్రశంసాపత్రం

నూరు శాతం రుణాలు రికవరీ



మేనేజర్ నుంచి ప్రశంసా పత్రం అందుకుంటున్న అరవింద్

వానపాముల (పెదపారుపూడి): మండలంలోని వానపాముల పీఏసీఎస్‌కు ప్రశంసాపత్రం దక్కింది. 2022–23 సంవత్సరంలో రైతులకు ఇచ్చిన వివిధ రుణాలను నూరు శాతం రికవరీ చేశారు. ఈ సందర్భంగా గుడివాడ బ్యాంక్ మేనేజర్ సీతారామ్ నుంచి బుధవారం పీఏసీఎస్ పర్సన్‌ఇన్‌చార్జి పల్లా అరవింద్ ప్రశంసాపత్రం అందున్నారు. ఈ సందర్భంగా బ్యాంక్ అధ్యక్షుడు అరవింద్ మాట్లాడుతూ పీఏసీఎస్‌లో మొత్తం 314 మంది రైతులు క్రాఫ్, రైతు నేస్తం, ఎల్‌టీ లోన్లు ద్వారా సుమారు రూ. 2.70 కోట్లు రుణాలు తీసుకున్నారని తెలిపారు. రైతులు తిరిగి రుణాలు మొత్తం చెల్లించారని తెలిపారు. గత నాలుగు సంవత్సరాల నుంచి బ్యాంక్‌లో నూరు శాతం రుణాలు రికవరీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ కార్యదర్శి మోచర్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆక్వా రంగానికి ప్రభుత్వం అండ



మత్స్యకార సొసైటీ సంఘ సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ కృష్ణ

కైకలూరు: ఆక్వా రంగానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పూర్తి సహకారం అందిస్తున్నారని ఎంపీపీ అడవి కృష్ణ చెప్పారు. కైకలూరు మత్స్యశాఖ కార్యాలయంలో కై కలూరు డివిజన్ పరిధిలో మత్స్యకార సహకార సంఘాలతో ఏడీ షేక్ చాన్ బాషా అధ్యక్షతన బుధవారం ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశానికి ఎంపీపీ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి రాగానే ఆక్వా రైతులకు విద్యుత్ సబ్సిడీ అమలు చేశారని చెప్పారు. ఫిషరీష్ ఏడీ చాన్ బాషా మాట్లాడుతూ ఫిష్ ఆంధ్రా పేరుతో ఏర్పాటుచేసే చేపల విక్రయ దుకాణాలకు ప్రభుత్వం రూ.లక్ష నుంచి రూ.10 లక్షలు ఎస్సీలకు 60 శాతం, బీసీలకు 40 శాతం సబ్సిడీతో అందిస్తుందనితెలిపారు. వైస్ ఎంపీపీ మహమ్మద్ జహీర్, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు భట్రాజు శివాజీ, ప్రముఖ ఆక్వా రైతు ఎండీ ఆసీఫ్‌పాషా, మండవల్లి, కలిదిండి మత్స్యశాఖ అభివృద్ధిఅధికారులు శ్రీనివాసరావు, రవికుమార్, పలు గ్రామాల వీఎఫ్ఏలు, రైతులు హాజరయ్యారు.

ఉదయం 6 నుంచి ఆక్వా ల్యాబ్

ఆక్వా రైతుల సౌకర్యార్థం కై కలూరు ఫిషరీష్ కార్యాలయం వద్ద ఆక్వా లాబొరేటరీ ఉదయం 6 నుంచి సాయంత్రం 6 గంటల వరకు అందుబాటులో ఉంటుందని ఏడీ చాన్ బాషా చెప్పారు. ల్యాబ్‌లో అతితక్కువ ధరలకు నాణ్యత ప్రమాణాలతో మట్టి, నీటి, మేత వంటి పరీక్షలు నిర్వహిస్తారన్నారు. ప్రధానంగా పీసీఆర్ టెస్టులు చేయించుకునే అవకాశం ఉందన్నారు.

వర్మీ కంపోస్టు తయారీ పనుల పరిశీలన

మండవల్లి: కానుకొల్లు గ్రామంలోని చెత్త సంపద తయారీ కేంద్రంలో వర్మీ కంపోస్టు తయారీ పనులను సర్పంచి నాగదాసి థామస్ బుధవారం పరిశీలించారు. చెత్త సందపద కేంద్రాల ద్వారా వచ్చే వర్మీ కంపోస్టుతో మొక్కలు ఎంతో ఏపుగా పెరిగి రైతుకు లాభాల పంట పండుతుందని థామస్ వివరించారు.

విత్తనశుద్ధికి బీజామృతం

మండవల్లి: మండలంలోని అల్లినగరం గ్రామంలో ప్రకృతి వ్యవసాయ డిజిటల్ సీఆర్పీ గౌతమ్‌కుమార్ ఆధ్వర్యంలో రైతులకు విత్తనశుద్ధి కోసం బీజామృతం తయారు చేశారు. గౌతమ్‌కుమార్ మాట్లాడుతూ విత్తనశుద్ధి వల్ల తెగుళ్ల దరిచేరవని, మొలకశాతం అధికంగా ఉంటుందని వివరించారు. కార్యక్రమంలో మండల ఇన్‌చార్జి నాగవిజయ, రైతులు పాల్గొన్నారు.

రీ సర్వేతో రైతులకు మేలు

పమిడిముక్కల: సమగ్ర రీ సర్వేతో రైతులకు మేలు జరుగుతుందని తహసీల్దార్ డి.రాజ్యలక్ష్మి తెలిపారు. ఫత్తేలంకలో జగనన్న శాశ్వత భూ హక్కు, భూరక్ష పథకంలో భాగంగా బుధవారం గ్రామసభ నిర్వహించారు. రైతులంతా పాల్గొని భూ నిజనిర్ధారణ చేసుకోవాలని సూచించారు. సర్పంచి హిదయతుల్లా, సర్వేయర్ మణికుమార్, ఆర్ఐ యేసుపాదం, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

పాము కాటుతో వ్యక్తి మృతి

గుడివాడ టౌన్: పాము కాటుకు వ్యక్తి మృతి చెందిన సంఘటన నందివాడ మండలం కుదరవల్లి గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామ శివారు సూర్యప్రకాశరావు పేటకు చెందిన చుక్కా నాగరాజు (47) ఈనెల 19వ తేదీ పొలంలో పనిచూసుకుని తిరిగి వస్తున్న సమయంలో పాముకాటుకు గురయ్యారు. క్షతగాత్రుని ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందారు.

ఈ–స్టాంపింగ్ లైసెన్స్ కేంద్రం ప్రారంభం

గుడివాడ టౌన్: రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన ఈ–స్టాంపింగ్ విధానంతో ప్రజలకు సమయం కలసివస్తుందని వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు మండలి హనుమంతరావు అన్నారు. బుధవారం స్థానిక జండు కార్యాలయంలో డిజిటల్ ఈ– స్టాంపింగ్ విధానాన్ని ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గతంలో ప్రజలు రూ.100, రూ.50, రూ.20, రూ.10 విలువగల నాన్ జ్యుడిషియల్ స్టాంపుల కొరకు నానా ఇబ్బందులు పడాల్సివచ్చేదన్నారు. ప్రభుత్వం జండు సంస్థకు ఈ–స్టాంపింగ్ లైసెన్స్ మంజూరు చేసిందన్నారు. దీని వలన వెంటనే స్టాంప్ డౌన్‌లోడ్ చేసుకోవచ్చన్నారు. డి.ఉమాకుమార్, సయ్యద్ గఫార్, నండూరి భద్రీనాథ్, బీఎస్‌బీ మౌళి పాల్గొన్నారు.

ఎస్ఐగా ప్రియకుమార్



కైకలూరు(కలిదిండి): కలిదిండి ఎస్ఐగా ఎస్.ప్రియకుమార్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఆయన పశ్చిమగోదావరి జిల్లా భీమవరం సీసీఎస్ నుంచి కలిదిండి వచ్చారు. ఇక్కడ పనిచేసిన ఎస్ఐ మణికుమార్ ఏలూరు ఎస్పీ కార్యాలయానికి వెళ్లారు. శాంతిభద్రతల పరిరక్షణలో అందరూ సమష్టిగా కృషి చేద్దామని ప్రియకుమార్ చెప్పారు.